
# ప్రశ్నార్థకం


పెద్దిభొట్ల సుబ్బరామయ్య



హఠాత్తుగా మేలుకున్నాను. సన్నగా వొణుకు పుట్టుకొచ్చింది. వొళ్లంతా చెమటలు పట్టాయి. కరెంటుపోయి ఎంత సేపయిందో ఏమో... చుట్టూ కటిక చీకటి... గొంతు ఎండిపోతున్నది. కాని గదిలో ఏ మూలనో వున్న కుండలో ఎక్కడో అడుగున నీళ్లున్న సంగతి గుర్తొచ్చి ఉసూరుమనిపించింది. నిన్నరాత్రికూడా పంపులోనీళ్లు రాలేదన్న విషయం దిగులు పుట్టించింది. కదలకుండా పడుకుండిపోయాను. కళ్లు తెరిచీ ప్రయోజనం లేదు. ఒకవేళ వెలుతురు వుంటే మాత్రం ఏం లాభం? ఎదురుగా ఒక గోడ.. పక్కకు తిరిగి చూస్తే మరొక గోడ... వెనుకవైపు ఇంకోగోడ.

మెలకువ రాక ముందు కలగంటున్నాను. దాన్ని గుర్తుచేసుకుందామని ప్రయత్నించాను. విశాలమైన మైదానంలో ఒంటరిగా నేను... కేవలం ఒంటరిగా ... ఎక్కడా కనుచూపు మేరలో గోడలులేవు... తీగలు లేవు. అంతటా ఆకుపచ్చని కల... ఒత్తుగా. మెత్తగా అందమైన గడ్డి... పైన ఆకాశం... 'ఆకాశం గగనం శూన్యం' అంటారు గాని శూన్యమైతేనేమి ఆకాశం అంటూ ఒకటి వుందిగదా! పక్షులు కొన్ని తీరికగా పల్టీలు కొడుతూ హాయిగా ఎగురుతున్నాయి.... గాలిదేవుడు చల్లగా మెల్లగా షికార్లు చేస్తున్నాడు. అంతలో ఏమయిందో ఏమో గాలిలో విసురు మొదలయింది. క్రమంగా గాలి వేగం పెరుగుతూ హోరుమని శబ్దం చేస్తూ నన్ను పైకి లేపేసింది. చెవుల్లో రొద... 'పద...పద.. పని వుంది....' అంటూ గాలిదేవుడు నన్ను వేగంగా పైకి లేపుకుపోతున్నాడు. నేను ఎగిరిపోతున్నాను. భూమిని విడిచి ఆకాశంలోకి అంతరిక్షంలోకి ఎగిరిపోతున్నాను. అక్కడ పెద్ద రంధ్రం ఏర్పడింది... దాన్ని పూడ్చి వెయ్యాలి... పద' అంటూ ఒక కంఠస్వరం. అలా ఎంతపైకి ఎగిరిపోయానో తెలియదు. నా చేతులు పెద్దవైనాయి. అక్కడ అద్భుత శూన్యంలో ఒక మహారంధ్రం ఏర్పడి క్షణక్షణానికీ మరింత పెద్దదవుతున్నది. అందులోనుంచి మహాభయంకర అమానుష వినాశకర శత్రువులు భూమిపైకి దండయాత్రకు వస్తున్నారు. నా చేతులతో ఆ రంధ్రాన్ని మూసివేసి ఆ విధ్వంసకర శక్తులను అడ్డుకునే ప్రయత్నం చేసిచేసి ఓడిపోయి రక్తం కక్కుతూ కూలిపోయాను. అంతలో మెలకువ వచ్చి కళ్లు తెరిచి చూస్తే అంతా కటిక చీకటి. ఆ ఇరుకు గదిలో ఒక పక్కన స్టీలు మంచం మీద నేను... మాసిన పక్కబట్టలు.. మాసిన దిండు...

ఆ ఓజోన్‌పొర అలా చిరిగిపోతూ వుంటే మన మనసులు ఇలాగే గతి తప్పుతాయేమో అనిపించింది. .... ఇక్కడ కళ్లు మూసుకుంటేనే అన్నీ కనిపిస్తాయి. ఏది కావాలనుకుంటే దాన్ని చూడ




అమీషా తెలివయిన నటి మణుల్లో ఒకరు. నటనలో గానీ, వ్యక్తిగతంగా గాని.. ఆమెకంటూ ఒక స్టయిల్ వుంటుంది. ధైర్యం చూపిస్తుంది. అందులో తెగింపూ కన్పిస్తుంది. (లేకపోతే తల్లి తండ్రుల మీదే కోర్టులో కేసేస్తుందా!) ఒకసారి మాటల్లో చాలా బోల్డ్ స్టేట్‌మెంటిచ్చింది. ఏ రంగంలో అయినా సరే...స్త్రీలు కలిగి వుండే శారీరక సంబంధాలు ప్రేమ సంబంధాలై వుండాలని రూలేం లేదని. అంటే - అది వేరు యిది వేరు అని తేల్చి చెప్పిపడేసింది. అది సరే. సినిమాల్లో జంటల్ని చూస్తే భలే జత కల్సింది అన్పిస్తుంది. ప్రీతి- సయిఫ్, ప్రియాంక-అక్షయ్ కుమార్, అభిషేక్-రాణి.. ఇలా.. కానీ అమీషాకే ఎక్కడా ఏ హీరోతోనూ(?) కెమిస్ట్రీ కలవడం లేదని గుసగుసలాడుకుంటున్నారు సినిమా జనాలు. ఆఁ! ఎలా కన్పిస్తుంది తెర వెనక విక్రమ్ భట్ వుంటేనూ ! 'మీరేమైనా అనుకోండి నే మాట్లాడను' అన్నట్టు అక్కడ్నుంచి లేచి వెళ్లిపోయింది ఈ కహోనా ప్యార్ హో.. కథానాయిక.

వచ్చు.. తెరిస్తే ఏమీ లేదు... అన్నీ గోడలు.. తీగలే.. కళ్లు మూసుకుంటే ఆకాశమూ మబ్బులూ పక్షులూ పిట్టలు కనబడతాయి. ఇవతల సన్నటి బాల్కనీ. అందులో ఆరేసిన బట్టలూ కనిపిస్తాయి. అన్నట్టు ఒక పాతకాలపు తులసికోటలో ఎండిపోతున్న తులసిమొక్క, పక్కనే రేకు డబ్బాలో మట్టిలో నుంచి కొద్దిగా పైకి పెరిగిన మనీప్లాంట్‌కూడా కనబడుతుంది. అదీ ఏపుగా పెరగలేదు... అక్కడున్న వారెవరికీ అధిక ధనయోగం లేదు కాబట్టి అది పెరగలేదని శాయన్న చెబుతూ వుంటాడు.

నా చిన్నతనం. సైన్యంలోకి వెళ్లకముందు జీవితం ఎప్పుడూ గుర్తు వస్తుంటాయి. నిజానికి ఆ బంగారు కాలం తప్ప గుర్తు చేసుకోవటానికి ఏముంది గనక? ఊరిచుట్టూ పంటపొలాలు... భూమాత అమిత వాత్సల్యంతో జనాన్ని కన్నబిడ్డల్లా చూసుకునేది. తల్లి భూదేవి ప్రేమరాశి... కాస్త గిల్లితే చాలు... పుష్కలంగా నీరు చిమ్మేది. ఇప్పటిలాగా పెద్దపెద్ద దయ్యపు యంత్రాలను దింపి భూమాత గుండెలు బద్దలు చేయాల్ని వుండేది కాదు. కాస్త తవ్వితే చాలు పుష్కలంగా నీరు. అప్పుడు క్రమం తప్పకుండా వానలు కురిసేవి. ఆకాశరాజు సన్నగా మెత్తగా మృదువుగా వర్షించేవాడు. సముద్రం మీద తుపానులు ఉప్పెనలు సునామీలు వుండేవి కావు. భూమితల్లి వర్షపు చినుకులతో తడిసి పులకరించినప్పుడు విత్తనాలు వేస్తే ఆ తల్లి వాటిని తన గుండెలలోకి లాక్కుని తనవక్తిని పంచి ఇచ్చి పోషించేది. ఇక ఊరిచుట్టూ కలకలలాడుతూ పచ్చని పైరు... ఊరికి దూరంగా ఒకవైపు కొండలబారు.. ఎవడో మహాపురాణ పురుషుడు తలక్రింద చేయి పెట్టుకుని దీర్ఘనిద్రలో వున్నట్టు....

వున్నట్లుండి ఏం జరిగిందో ఏమో అంతటా పెనుమార్పులు సంభవించాయి కొద్దికాలంలోనే... ఎవరెవరో వచ్చారు. పెద్దపెద్ద పరిశోధనలు చేశారు. భూమిలోపల ఎక్కడో అడుగున మంచి మంచి రాళ్లున్నాయని కనిపెట్టారు. పలకలు పలకలుగా వుండి వింతవింత రంగులతో మెరిసిపోతూ మహానగరాలలో మహాభవంతులలో నేలమీద పరిచేందుకు అద్భుతంగా వుంటాయని కనిపెట్టారు. ఊరుమాయమైంది. భూమాత గుండెలు బద్దలు చేసి యంత్రాలను లోపలకి దింపి విలువైన రాయిని తీశారు. ఎక్కడెక్కడి పరాయివాళ్లో వచ్చారు. కోట్లు కోట్లు ధనం సంపాదించారు. పొలాలు నశించిపోయి కొండ రూపుమాసిపోయి ఊరు ధ్వంసమైపోయి సర్వం మారిపోయింది. వివిధ వృత్తులవారు కూలీలైనారు. ఊళ్లో మజ్జిగ మంచినీళ్లు కూడా వ్యాపార వస్తువులైనాయి.

సైన్యంలో పనిచేసే అలిసిపోయి హాయిగా బతుకుదామని వస్తే ఇక్కడ ఏం మిగిలింది? విధ్వంసం తప్ప? అదుగో మళ్లీ అదే సవ్వడి. ఈసారి ఎవరో వెక్కి వెక్కి రోదిస్తున్నట్లు.. అవును... భూమాత .. ఈ ఆరంతస్థుల చిన్న చిన్న అపార్ట్‌మెంట్ల మహాభవనం అడుగునుంచి కలలోనుంచి. ఏడుస్తున్నది. ఈ కాస్త స్థలంలో ఇన్ని కుటుంబాల ఇందరు మానవుల కల్మషాన్ని కాలుష్యాన్ని ఎలా భరించనురా దుర్మార్గులారా! అని ఏడుస్తున్నది.

ఇప్పుడీ మహానగరానికి వలస వచ్చి బతుకుతున్నాను.. ఇంత మందిలోనూ ఇక్కడ ఒంటరితనమే.... ప్రకృతి తోడు లేనివాడు ఎందరి మధ్య వుంటేనేమి? అది ఒంటరి బతుకే కదా... పక్క భాగంలోని భార్యభర్తలు ఉదయమే లేచి ఎవరితోవన వారు ఉద్యోగాలకు వెళ్లిపోతారు. అటువంటి జీవితం గడిపే తమకు సంతానం ఎందుకని వారు పిల్లల్ని కనలేదూ, ఎక్కడో గుప్పెడు రూపాయలకు, ముష్టి డి. ఎ లకు అరవ చాకిరీ చేసి చీకటి పడిన తర్వాతనే తిరిగి వస్తారు. వాళ్లదొక గడియారపు బతుకు.

ఇలా రోజులు.. నెలలు.. సంవత్సరాలు గడిచిపోతున్నాయి. ఏ అపార్టుమెంటులోనో ఎవరో ఎప్పుడో ఆయువు మూడి వెళ్లిపోతారు. అప్పుడు చూడాలి వేడుక. కాస్త అలజడి... అసహనం... అంతే... కాస్సేపటిలోనే అంతా సద్దుమణిగిపోతుంది. అందరూ బతుకుతున్నాను. ఎవ్వరూ జీవించడం లేదు. నేను మళ్లీ నిద్రపోదామని ప్రయత్నిస్తున్నాను. కాకపోతే కలత నిద్ర.

అక్కడెక్కడో దూరపు అంతరిక్షంలో ఆ భయంకర రంధ్రం వేగంగా పెరిగి పెరిగి అందులో నుంచి ఏవేవో అదృశ్య విధ్వంసకర శత్రువులు భూమ్మీదికి వేగంగా అతివేగంగా దిగివస్తున్నట్లు మళ్లీ కల.. సముద్ర గర్భాలలో పెద్దపెద్ద ప్రకంపనలు సంభవిస్తాయి. విధ్వంసం మిగులుతుంది. వున్నట్టుండి మళ్లీ మెలకువ.. ఆ చీకటిలో తెల్లగా మెరుస్తూ ఒక పెద్ద ప్రశ్నార్థకం ... కొశ్చన్ మార్కు... వుండి వుండి మరింత పెద్దదై నన్ను భయపెడుతున్నది...

★